# అభివృద్ధిని చూసి ఆదరించండి..

- కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- గ్రామాల్లో మహిళా భవనాలు నిర్మిస్తా
- సంక్షేమంలో నంబర్‌వన్‌గా తెలంగాణ
- బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



మన్‌సాన్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, చిత్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, అక్టోబర్ 29: సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించాలని బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని ఇటికాలపల్లి, రామచంద్రాపూర్, కొన్నె, దబ్బగుంటపల్లి, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డితో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. పల్లా ప్రచారానికి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు విన్యాసాలు, కోలాటం, బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. ఆయనకు మహిళలు హారతులు పట్టి, నుదుట తిలకం దిద్దారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. మసీదులు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్ప డిన రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే పనిలో కేసీఆర్ నిలిచారని అన్నారు. దశల వారీగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తాను స్వయంగా గుర్తించడంతోపాటు ప్రజాప్రతి నిధుల ద్వారా తెలుసుకున్నానని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రా మాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులందరికీ పింఛన్లు ఇప్పిస్తామని, భూమి ఉన్న వాళ్లకు రైతుబీమా, భూమి లేని వాళ్లకు కేసీఆర్ బీమా వర్తింపజేస్తున్నామన్నా రు. ఆసరా పింఛన్లు పెంచుతామని, సౌభాగ్యలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 3 వేలు అందించేందుకు కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారని అన్నారు. గ్రామాల్లో మహిళల కోసం సొంత భవనాలు నిర్మించేలా కృషి చేస్తామన్నారు. పంట నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని, వారం పది రోజుల్లో వేపిస్తామన్నారు. రుణమాఫీ అందరి రైతులకు వర్తింప జేస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపోళ్లు పథకాలు ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నారని అన్నారు. పథకాలపై అగ్రాసు పాటపాడుతుండ్రని, వాళ్లను ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరన్నారు. యాభై ఏండ్లకు పైగా పాలించిన కాంగ్రెసోళ్లు కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా తదితన పథకాలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. ఆ పార్టీని నమ్మితే పథకాలన్నీ ఆపేస్తారని అన్నారు. మరోసారి బీఆర్‌ఎస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తారని అన్నారు. 3 గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా.. 24 గంటలిచ్చే తెలంగాణ కావాలా అని ప్రజలను ప్రశ్నించా రు. సీఎం కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనగామ ప్రజలకు సేవలందించడంలో ముందుంటా నని పేర్కొన్నారు. తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు రజితావెంకట్‌రెడ్డి, దూడల కనక య్య, సుంకె లక్ష్మి, చంద్రమౌళి, ఇంద్రారెడ్డి, నాగ రాజు, వేముల వెంకట్, లక్ష్మణ్‌గౌడ్, వేముల విద్యాసాగర్, ఆంజనేయులు, సిద్ధారెడ్డి, శివకుమార్, మల్లేశం, లతాశ్రీతిరుపతిగౌడ్, మద్ది కుంట రాధ, భాస్కర్, రమేశ్, తార శ్రీధర్, జనార్దన్, పరమేశ్వర్‌రెడ్డి, కీసర లక్ష్మి, బాగులు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమ ణారెడ్డి, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్, జావీద్, బాల్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, రాములు, అశోక్, కిష్టయ్య, ఆంజనేయులు, కొండి వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, అజీం, బాలరాజు, మధుప్రసాద్, సిద్దిరాములు, నర్సమ్మ, నర్సింహులు, పడిగెల కరుణాకర్‌రెడ్డి, గీస ప్రకాశ్, ముశిని రాజుగౌడ్, కోనేటి స్వామి, రవీందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆజాం, కరుణాకర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఇటికాలపల్లిలో కాంగ్రెస్, కొన్నెలో పలు పార్టీల నుంచి పల్లా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.


ఎల్లంలలో బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సర్పంచ్ ఎర్ర సుజాత

## పల్లా గెలుపు కోసం కృషి చేయాలి

జనగామ రూరల్, అక్టోబర్ 29: బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని సర్పంచ్ ఎర్ర సుజాత తెలిపారు. ఆదివారం మండలంలోని ఎల్లంలలో బూత్ స్థాయి కమిటీలను వార్డుల వారీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లా విజయం కోసం కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ప్రతి వార్డుకు బూత్‌స్థాయి కమిటీని నియమించామని, వారితో ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సీమన్, నాయకులు పాల్గొన్నారు.


వెల్దండలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐకేపీ ఏపీఎం రవి

## కొనుగోలు కేంద్రాలతోనే గిట్టుబాటు ధర

నర్మెట, అక్టోబర్ 29: రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఐకేపీ ఏపీఎం మదారపు రవి అన్నారు. మండలంలోని వెల్దండలో ఉషోదయ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని అన్నారు. ఇక్కడే రైతులకు మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీలు బత్తిని యాదగిరి, ఏఈవో కన్నయ్య, వీవోఏలు ఈ శోభారాణి, రావుల ప్రత్యూష, లింగాల భవాని, ఇమ్మడి కృష్ణవేణి, వీవో కమిటీ సభ్యులు రాజేశ్వరి, కవిత, మేఘమాల, విజయ పాల్గొన్నారు.

## నా ఇంటికి 'ఆసరా'.. కేసీఆర్ సార్

**దివ్యాంగుడు కందుకూరి రాములు, మాధాపురం**


మాధాపురంలో దివ్యాంగుడు కందుకూరి రాములుకు పింఛన్ ఇస్తున్న బీపీఎం యాదగిరి

దేవరుప్పుల, అక్టోబర్ 29: బీమారి వచ్చి మోకాలు కాడికి కాలు కొట్టేసింండ్రు. నా కొడుకు పనిచేస్తుంటె కుడి చేతి రెక్క ఇరిగింది. భార్య కూలీనాలి చేస్తది. నాకు వికలాంగుల పింఛను రూ. 4016 నెలనెలా ఠంచనుగా వస్తది. ఇదే మా బతుకుదెరువు. ఈ డబ్బులు లేకపోతే ఆడుక్కతినుడే గతి ఉండె. కేసీఆర్ సారు మా ఇంటికి దేవుడు. ఈ పైసల్‌తోని ఇల్లెల్లుతది. ప్రభుత్వ దవాఖానల నెలనెలా మందులు తెచ్చుకుంట. కేసీఆర్ సారు సల్లగుండాలె. ఆసరా పథకం లేకుండా నా అసొంటోళ్లు బతకక పోదురు. వికలాంగులు తలెత్తుకుని తిరుగుతుండ్రంటె కేసీఆర్ జేయబట్టే. అదే డబ్బులు నెలనెలా అందకపోతే మా బతుకులు ఆగమే. ఏ గవర్నమెంటు వచ్చినా మా పైసలొచ్చుడు నమ్మకం దక్కువే. ఇదొక్కటే కాదు.. నీళ్లకు కొదవలేదు. నల్లా నీళ్లు ఇంటికే వస్తున్నయి. కాళ్లు లేనందుకు నీళ్లు ఇంటికి రాకపోతే మాబతుకేం కావాలె. నెల కాంగనే పోస్టు ఆఫీసు నుంచి సారు మా ఇంటికాడికొచ్చి సంతకం తీసుకుని పైసల్ ఇచ్చిపోతడు. ఈ ఎన్నికల్లో మళ్ల కేసీఆర్ సారే గెలువాలె.

## రాష్ట్ర స్థాయి సమావేశానికి వెళ్లిన బీఆర్‌ఎస్వీ నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 29 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగిన బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్వీ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి అధ్వర్యంలో నాయకులు తరలి వెళ్లారు. ఈ సమావేశానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారని చిరంజీవి తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్వీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి ప్రభాకర్, నాయకులు పాలమాకుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు


పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

జనగామ, నమస్తేతెలంగాణ/నర్మెట, అక్టోబర్ 29: నర్మెట, తరిగొప్పుల మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్, వైఎస్సార్ సీపీకి చెందిన కార్యకర్తలు ఆదివారం జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆగపేట సర్పంచ్ ముప్పిడి లక్ష్మీప్రతాప్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మేడబోయిన రాజు నేతృత్వంలో 30 మంది గులాబీ కండువాలు కప్పుకున్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి పెద్ద సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ మండల ప్రధాన క్యాదర్శి తోకల శేఖర్, మార్క కృష్ణ, బొడ్డు ప్రేమ్‌కుమార్, రాజబోయిన రాజ్‌కుమార్, అనిల్, రాకేశ్, శ్రావణ్, సాయికుమార్, శేఖర్, రమేష్, వైఎస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొన్నబోయిన రాజ్‌కుమార్, నర్మెట సోషల్ మీడియా అధ్యక్షుడు నక్క సుధాకర్, నర్మెట మండల ఉపాధ్యక్షుడు మార్క రమేశ్, పిట్టల స్వామి, రాజబోయిన శ్రీధర్, బోయిని భాస్కర్, పిట్టల కార్తీక్, గౌరబోయిన కర్ణాకర్, శ్రీకాంత్, రాజు, శ్రీను తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పెద్ది రాజిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, నర్మెట సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బుడ్డ స్నేహలతా భాస్కర్, నాయకులు గోగు గట్టయ్య, ముడికె గట్టుమల్లయ్య, గోగు నాగరాజు, మార్క గణేశ్ పాల్గొన్నారు.

### సాగునీటి కాల్వల్లో పూడిక తొలగించాలి

బొమ్మకూర్, నర్మెట గ్రామాలకు గోదావరి జలాలను అందించే కాల్వల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని ఆయా గ్రామాల రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కోరారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. తమ సమస్యపై వెంటనే స్పం దించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# మనిషి మానవతావాదిగా ఉండాలి

**పుస్తకావిష్కరణ సభలో డాక్టర్ నందిని సిధారెడ్డి**


పుస్తకావిష్కరణ సభలో మాట్లాడుతున్న డాక్టర్ నందిని సిధారెడ్డి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 29 : మనిషి మానవతా వాదిగా ఉండాలని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రలోని ఓం సాయి గార్డెన్‌లో స్థానిక విశ్రాంత ఆదర్శ ఉపాధ్యాయుడు, కవి, రచయిత కొలిపాక బాలయ్య 85వ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని ఆయన రచించిన భావ విపంచిక (మినీ కవితలు), నా జీవన ప్రస్థానం (ఆత్మకథ) పుస్తకాల ఆవిష్కరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నందిని సిధారెడ్డి రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కవిత్వం అందరినీ కలుపుతుంది, రాజకీయం విడదీస్తుందని తెలిపారు. గొప్ప మానవతావాదికి స్ఫూర్తిగా పుస్తక రచయిత బాలయ్య నిలిచారని కొనియాడారు. సాహిత్యకారులు ప్రతి దానిని ఒక హిత సభగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం రచయిత కొలిపాక బాలయ్య సత్యవతి దంపతులను ఘనంగా సన్మానించారు. వివిధ రంగాల్లో ప్రతిభకనబరుస్తున్న 85 మంది కవులు, రచయితలు, గాయకులు, కళాకారులకు విశిష్ట సేవా పురస్కారాలు అందజేశారు. ఈ పుస్తకావిష్కరణ సభకు డాక్టర్ పోరెడ్డి రంగయ్య సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఓయూ విశ్రాంత ప్రొఫెసర్లు బలరాంనాయక్, కే రామకృష్ణ, జీ నర్సింహరావు, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్, నల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, నడికట్టు మహేందర్‌రెడ్డి, కవులు అయిలా సోమనర్సింహాచారి, కోడం కుమారస్వామి, లగిశెట్టి ప్రభాకర్, కన్నారపు శివశంకర్, మహంకాళి రాజేశ్వర్, విజయ్ కుమార్ బజాజ్, పొట్టబత్తిని భాస్కర్, నక్క సురేశ్, జీడి రమేశ్, కవయిత్రి బుదారపు లావణ్య, బాలయ్య పాల్గొన్నారు.